క్లుప్తంగా

వంటసామగ్రి అందజేత



నెల్లికుదురు/గార్ల : నెల్లికుదురు మండలం రావిరాల వరద బాధితులకు గురువారం గార్ల మండల ఆర్ఎంపీ వైద్యులు వంట సామగ్రిని అందజేశారు. ఆర్ఎంపీ వైద్యులు తమవంతు సాయం చేయాలని రూ.80,000 విలువ గల వంటసామగ్రిని కొనుగోలు చేసి రావిరాల వరద బాధితులకు అందజేశారు. ఆర్ఎంపీ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీంద్రాచారి,ఆర్ఎంపీలు గోళ్ల మాధవరావు, శేషగిరి కొండల్‌రావు, జిలాని, వెంకటేశ్వర్లు, శ్రీధర్, బాపనయ్య, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

సబ్సిడీ పత్రాలు..
మరిపెడ రూరల్ : మహాలక్ష్మి పథకంలో భాగంగా మండలంలోని వీరారం గ్రామ లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను రేషన్ షాపుల ద్వారా గురువారం పంపిణీ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు రూ.500 గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు స్థానిక నాయకులు బుర్ర వెంకన్న, నవీన్ తెలిపారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

కురవి : ఎరువులు, పురుగు మందుల షాపులను మండల వ్యవసాయశాఖ అధికారి జి.నరసింహారావు గురువారం తనిఖీ చేశారు. లైసెన్సులు షాపులో ప్రదర్శించాలని సూచించారు.రైతులు కొనుగోలు చేసిన వస్తువులకు బిల్లులు ఇవ్వాలని, ఆధార్ ద్వారానే విక్రయాలు చేయాలని సూచించారు.

మాక్ పోలింగ్



మహబూబాబాద్ అర్బన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, ఈవీఎం ఓటింగ్, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఆర్థికసాయం



కురవి : మండలంలోని మోద్గులగూడెం ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన షేక్ గౌసుద్దీన్ కుటుంబానికి ఉపాధ్యాయులు ఆర్థిక చేయూతనిచ్చారు. గౌసుద్దీన్ కుటుంబానికి రూ. 25 వేలు అందజేశారు.



గూడూరు: ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ



మహబూబాబాద్: నివాళులర్పిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



కురవి : చాకలి ఐలమ్మ జయంతి నిర్వహిస్తున్న సిబ్బంది

వీరనారి చాకలి ఐలమ్మ

భూమి కోసం నిజాం దేశ్‌ముఖ్‌ల ఆరాచకత్వాన్ని ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని పలువురు కొనియాడారు. జిల్లావ్యాప్తంగా గురువారం ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్, న్యూడెమోక్రసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తొర్రూరు: ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



బయ్యారం: గంధంపల్లిలో..



చిన్నగూడూరులో..



దంతాలపల్లిలో..



డోర్నకల్ మున్సిపల్ కార్యాలయంలో..



మహబూబాబాద్ రూరల్: ఎన్డీ ఆధ్వర్యంలో..



గార్లలో..



నెల్లికుదురులో..



పెద్దవంగర: నివాళులర్పిస్తున్న సురేష్



నర్సింహులపేటలో..

తల్లిగుండె తల్లడిల్లె..

● రోడ్డు దాటుతూ పిల్లకోతి మృత్యువాత



చనిపోయిన పిల్లకోతి వద్ద తల్లికోతి

గార్ల : పిల్లకోతి మృతి చెందడంతో తల్లికోతి గుండె తల్లడిల్లింది. తన బిడ్డ ఇంకా బతికే ఉందని పిల్లకోతి కళేబరాన్ని వదలకుండా రోడ్డుపైనే బాధతప్త హృదయంతో అటుఇటు దీనంగా చూస్తు ఉండిపోయింది. దీంతో వానర సైన్యం సైతం తల్లికోతికి మద్దతుగా రెండు గంటల పాటు రోడ్డుపై తిష్ట వేశాయి. మండలంలోని సీతంపేటలో రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు వాహనం కింద పడి పిల్లకోతి మృతిచెందింది. దీంతో తల్లికోతి, పిల్లకోతి కళేబరాన్ని వదిలిపెట్టకుండా అక్కడే ఉండి పోయింది. దీంతో ఇరువైపుల వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బదిపడ్డారు. అనంతరం గ్రామస్తులంతా కలిసి కర్రలతో కోతులను బెదిరించడంతో తల్లికోతి, తన బిడ్డను ఎత్తుకొని పొలాల్లోకి వెళ్లిపోయింది.

ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి



గూడూరు : ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ అన్నారు. అయోధ్యపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని 39 జీపీల సిబ్బందికి బీపీ, షుగర్‌లతో పాటు రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. డాక్టర్ యమున, దేవేందర్, ప్రతిభ, నరేష్‌కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు : పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్, చైర్మన్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పార్టీ పక్షాన అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ ప్రతినెల ఇంటి, నల్లా పన్నుల వసూళ్ల పై ఉన్న శ్రద్ధ పట్టణంలోని 2వ వార్డుతోపాటు మిగిలిన వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులకు లేదన్నారు. నాయకులు జమ్ముల శ్రీను, వెంకటేశ్వర్లు, నాగేష్, యాకన్న, నాగేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, మంగీలాల్, రమేష్, దేవేందర్, సుధీర్ పాల్గొన్నారు.

సీఆర్టీల వేతనాలు విడుదల చేయాలి

మహబూబాబాద్ అర్బన్ : గిరిజన ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సీఆర్టీ ఉపాధ్యాయుల పెండింగ్ వేతనాలకు విడుదల చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రీనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన శాఖ కార్యాలయంలో సీఆర్టీయూలు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గురువారం వినతి పత్రం అందజేశారు. జిల్లాలో 108 మందికి ఆరు నెలల నుంచి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్న సీఆర్టీల సమస్యలు పరిష్కరించాలని, గిరిజన శాఖ అధికారులు స్పందించి వెంటనే వేతనాలను విడుదల చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ చిట్టిబాబు, భూక్య హరికిషన్, బానోత్ రవీందర్, ధరావత్ మంగు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

హక్కుల కోసం ఉద్యమించాలి



మరిపెడ : మహిళా హక్కుల కోసం ఉద్యమించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత అన్నారు. మండలకేంద్రంలో ఐద్వా మండల మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళా హక్కుల సాధన కోసం ప్రతి మహిళా ఉద్యమంలోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో మండల అధ్యక్షురాలు జిన్నా మాధవి, పసుపులేటి శోభ, ఉప్పలమ్మ, ఎల్లమ్మ, శ్రీదేవి, మమత, శైలజ, పద్మ, ఇద్దమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని సరిచేశారు



గార్ల : గార్ల సమీపంలోని ఓ ఫంక్షన్‌హాల్ వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 33 కేవీ లైన్ ఇనుప విద్యుత్‌స్తంభం ఒరిగిపోయి షాక్ వస్తుంది. దీంతో 'స్తంభం షాక్ కొడుతుంది' అనే శీర్షికన గురువారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. ఏఈ మహేంద్రబాబు సమక్షంలో సిబ్బంది ఇనుప విద్యుత్ పోల్‌ను సరి చేశారు. దీంతో ఈ ప్రాంతం రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

సాక్షి స్పందన

విద్యుదాఘాతంలో గొర్రెలు మృత్యువాత



మరిపెడ రూరల్ : విద్యుత్ తీగ తెగి పడడంతో 10 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, జీవాల మందతో వెళ్తున్న యువకుడు విద్యుత్ షాక్ గురై ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ సంఘటన మండలంలోని గాలివారిగూడెంలో గురువారం చోటు చేసుకుంది. గాలివారిగూడెం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి రాజుల నర్సయ్య మనవడు నగినబోయిన వెంకటేష్ ఇంటి నుంచి గొర్రెల మందను మేతకు తీసుకు వెళ్తున్నాడు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రామ శివారు ముత్యాలమ్మ గుడి వద్ద 11 కేవీ విద్యుత్ తీగ తెగి ప్రధాన రహదారిపై అడ్డంగా పడి ఉంది. ఈ క్రమంలో రోడ్డుపై వెళ్తున్న గొర్రెల మందకు తెగిపడిన విద్యుత్ వైర్ తగిలి 10 గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. జీవాలతో వెళ్తున్న వెంకటేష్ కూడా తడిసిన భూమి ఎర్త్ కావడంతో విద్యుత్ షాక్ గురై ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడ్డాడు. షాక్‌కు గురైన యువకుడిని మరిపెడ మండల కేంద్రంలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మృతి చెందిన జీవాల విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని బాధిత గొర్రెల యజమాని నర్సయ్య బోరున విలపించాడు. నర్సయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి
కేసముద్రం : కేసముద్రంవిలేజ్‌కి చెందిన పుచ్చకాయల సంపత్‌రెడ్డి(33) మద్యం మత్తులో నడుచుకుంటూ వెళ్తుండగా, రైల్వేఓవర్ బ్రిడ్జి సమీపంలో గురువారం ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో అతడి తలకు తీవ్రగాయమైంది. కాగా, 108లో మానుకోట ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళీధర్‌రాజు తెలిపారు.

చికిత్సపొందుతున్న వ్యక్తి..
కేసముద్రంవిలేజ్‌లో ఈనెల 22న ఆటో, బైక్ ఢీకొన్న ఘటనలో ఇనుగుర్తి మండలంలోని చీన్యాతండా జీపీకి చెందిన గుగులోత్ చంద్రమౌళి(33) తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈమేరకు వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతే చంద్రమౌళి పరిస్థితి విషమించడంతో గురువారం మృతిచెందినట్లు ఎస్సై మురళీధర్‌రాజు తెలిపారు.

క్రైం కార్నర్

హత్యాయత్నం కేసులో ఒకరి రిమాండ్
మహబూబాబాద్ రూరల్ : హత్యాయత్నం కేసులో ఒకరిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించామని మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ గురువారం తెలిపారు. జమాండ్లపల్లికి చెందిన పోలెపంగు ఎల్లయ్య వరుసకు అన్న కొడుకు అయిన వ్యక్తిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు.

గాదెవాగులో ఆటో బోల్తా
కొత్తగూడ : మండల కేంద్రానికి చెందిన వెల్డింగ్ షాపు యజమాని కాశీం వరంగల్‌లో షాపునకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసుకుని ఆటోలో తిరిగి వస్తున్నాడు. వర్షం కురవడంతో గాదెవాగు రోడ్డుపై నుంచి వరద ప్రవహిస్తోంది. వరద దాటే క్రమంలో ప్రమాదవశాత్తు ఆటో వాగులో బోల్తా పడింది. గాదెవాగు కాజువే దెబ్బతిని గుంతలు పడడంతో ప్రమాదానికి కారణమని కాశీం తెలిపారు. ఎవరికి ఎలాంటి నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

బలపాలలో చోరీ..
బంగారు, వెండి ఆభరణాల అపహరణ
కురవి : తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబడి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడిన సంఘటన బలపాల గ్రామంలో బుధవారం రాత్రి జరిగినట్లు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ గురువారం తెలిపారు. మండలంలోని బలపాలకు చెందిన పిట్టల స్వరూప–మోహన్‌రావు దంపతులు బుధవారం రాత్రి ఇంటికి తాళం వేసి మిర్చి నర్సరీ వద్దకు వెళ్లారు. గురువారం ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి బీరువాలోని ఆరు తులాల బంగారు ఆభరణాలు, 26 తులాల వెండి ఆభరణాలు, రూ.25వేల నగదు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు ఆయన వివరించారు. మోహన్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

పర్యావరణాన్ని రక్షించుకోవాలి
తొర్రూరు : పర్యావరణ రక్షణకు పాటుపడాలని నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్, తెలంగాణ అకాడమీ సైన్స్ ఫోర్త్ జోన్ కోఆర్డినేటర్ కొత్త లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం డివిజన్ కేంద్రంలో నిర్వహించిన పర్యావరణ, ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు.

పార్టీలో సముచితస్థానం కల్పిస్తాం
కేసముద్రం : కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికి సముచితస్థానం కల్పిస్తామని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అన్నారు. కేసముద్రం మార్కెట్ చైర్మన్ పదవిని ఆశించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డికి ఆ పదవి ఇవ్వకపోవడంతో అసంతృప్తితో ఉండగా గురువారం అమీనాపురంలో మహేందర్‌రెడ్డిని భరత్‌చందర్‌రెడ్డి కలిశారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ
మహబూబాబాద్ రూరల్ : రాష్ట్ర స్థాయి చిత్రలేఖన, వ్యాసరచన పోటీల్లో మహబూబాబాద్ పట్టణంలోని పాణిని హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా గురువారం త్రిదండి రామానుజ చిన్నజీయర్ స్వామి విద్యార్థులకు ప్రశంసపత్రం, నగదు పురస్కారం అందజేసి ఆశీర్వదించారు.

నివాళి
కేసముద్రం : సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహానికి సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న ఆధ్వర్యంలో గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు అన్నారపు హనుమంతు, చంద్రమౌళి, సరస్వతి, యాకయ్య, బట్టు వెంకన్న, బద్రి, మంగమ్మ పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ
కేసముద్రం : మండల కేంద్రంలో ఐటీసీ–ఎంఎస్‌కే భద్రాచలం సహకారంతో ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ–2024 కార్యక్రమంలో భాగంగా గురువారం కేసముద్రంస్టేషన్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

రేషనలైజేషన్ జీఓను సవరించాలి



పెద్దవంగర : ఉపాధ్యాయుల సర్దుబాటుకు విద్యాశాఖ జారీ చేసిన జీఓ 25ను సవరించాలని మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో హరివిల్లు శిక్షణ కార్యక్రమం అనంతరం రేషనలైజేషన్ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయ్‌కుమార్, నాయకులు ఐలయ్య, చిక్కాల సతీష్, విద్యాసాగర్, యాకుబ్‌పాషా, యాకయ్య, బాలరాజు, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కొనసాగుతున్న పోషణమాసం
కేసముద్రం /చిన్నగూడూరు : ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంగన్‌వాడీసెంటర్‌లో, చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లిలో పోషణమాసం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.

ఉద్యమకారులకు ఇళ్లు కేటాయించాలి
కొత్తగూడ : తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ప్రభుత్వం స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని తుడుందెబ్బ, బీజేపీ నాయకులు తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు.

గాంధీజీ సాహిత్యం పుస్తకాల పంపిణీ
మహబూబాబాద్ రూరల్ : మహాత్మాగాంధీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గాంధీ సూక్తులు, సాహిత్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర గాంధీ స్మారక నిధి బాధ్యులు సింగు రమేష్ అన్నారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన సత్యసాయి సేవా సమితి సీనియర్ బాధ్యులు నాగేంద్ర నాగేశ్వరరావుకు సింగు రమేష్ గురువారం గాంధీజీ సాహిత్యం అందజేశారు. పుస్తకాలు అవసరం ఉన్నవారు ఫోన్ 94407 76821 నంబర్‌లో సంప్రదిస్తే అందజేస్తామన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత
పెద్దవంగర : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను యూత్‌ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో హెచ్‌ఎం బుదారపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, గౌరీశంకర్, సత్యం, రమేష్, కర్ణాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలని ఎస్పీకి వినతి
బయ్యారం : కాంగ్రెస్ నాయకుల నుంచి తమకు రక్షణ కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బానోత్ కృష్ణకుమారి గురువారం ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. తమ ఇంటికి వచ్చి దాడికి యత్నించిన నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఆమె ఎస్పీని వేడుకున్నారు.

గ్యాస్ వినియోగదారులు ఓటీపీ తెలియజేయాలి
మహబూబాబాద్ : గ్యాస్ సిలిండర్ డోర్ డెలివరీ సమయంలో ఓటీపీని తెలియజేయాలని హెచ్‌పీ గ్యాస్ మానుకోట ఏజెన్సీ మేనేజర్ బి.ప్రసాద్ గురువారం ప్రకటనలో తెలిపారు. గ్యాస్ కోసం బుక్ చేసుకున్న వినియోగదారులు డెలివరీ బాయ్స్‌కు మొబైల్‌లో వచ్చే నాలుగు అంకెల ఓటీపీని తెలియచేయాలన్నారు.

ఉద్యోగులకు బదిలీ తప్పదు
దంతాలపల్లి : ఉద్యోగులకు బదిలీ సహజమని వైద్యాధికారి చైతన్య అన్నారు. ప్రజా వైద్యశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను గురువారం సన్మానించి వీడ్కోలు పలికారు.

వీఆర్ఏ వారసులకు న్యాయం చేయాలి
పెద్దవంగర : వీఆర్ఏల వారసులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందించి న్యాయం చేయాలని ఆ సంఘం మండల నాయకుడు చెరుకు వెంకటయ్య, నీరటి యాకయ్య, చాట్ల వెంకటనారాయణలు కోరారు. గురువారం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు.

పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించాలి
మహబూబాబాద్ అర్బన్ : జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని ఆర్సీఓ కార్యాలయం ఏఓకు ట్రైబల్ గురుకుల పాఠశాల తల్లిదండ్రులు గురువారం వినతి పత్రం అందజేశారు. సమావేశం నిర్వహించకుంటే గురుకులాల ఎదుట తల్లిదండ్రులతో ఆందోళన నిర్వహిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు చైర్మన్ బొట్టు రమేష్ డిమాండ్ చేశారు.

మైనార్టీ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ
డోర్నకల్ : స్థానిక మైనార్టీ బాలికల కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రాజసుధను మహబూబాబాద్ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలకు బదిలీ చేశారు. దీంతో కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న స్వప్న గురువారం ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

సీపీఎం గ్రామసభ
కురవి : పేదరికం ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు గొల్లపల్లి నాగయ్య అన్నారు. మండలంలో రాజోలులో పార్టీ గ్రామశాఖ మహాసభను గురువారం నిర్వహించారు. నాగయ్య మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు.

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక



రమేష్



మహమూద్అలీ

గార్ల : పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా చింత నిప్పు రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ మహమూద్‌అలీని గురువారం ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా భూక్య రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలుగా మంజుల, మ హిళా కార్యదర్శిగా ప్రశాంతికుమారి, కార్యదర్శులు గా నాగేశ్వరరావు, సురేందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా పూర్ణచందర్
నర్సింహులపేట : పీఆర్‌టీయూ టీఎస్ మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షు డిగా ఎర్ర పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శిగా కొ ండ సంజీవ, మహిళా ఉపాధ్యక్షురాలిగా శ్యాంబా యి, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీను, మహిపాల్ రెడ్డి, యాకసాయిలు, మహిపాల్‌రెడ్డి, శంకర్, సంధ్యారాణి, కవిత, రాజు, కరుణాకర్‌ను ఎన్నుకున్నారు.

ఎంఈఓలుగా బాధ్యతలు


మహబూబాబాద్ అర్బన్/ చిన్నగూడూరు /తొర్రూరు రూరల్ : మానుకోట మండల విద్యాశాఖ అధికారిగా రామాస్ ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం ఎస్.వెంకటేశ్వర్లు, చిన్నగూడూరు విద్యాశాఖాధికారిగా ఎస్.రవికుమార్‌ను తొర్రూరు రూరల్ : మండల విద్యాశాఖ అధికారిగా ప్రధానోపాధ్యాయుడు మహంకాళి బుచ్చయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయా ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎంఈఓలను శాలువాతో సన్మానించారు.

వెదురు ఉత్పత్తుల ప్రదర్శన

గూడూరు : మండలంలోని అయోధ్యపురం గ్రామానికి చెందిన స్వర్ణభారతి గ్రామైక్య సంఘం మహిళలు తయారు చేసిన వెదురు ఉత్పత్తులను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి


● గిరిజన సంక్షేమ శాఖ డీడీ సైదానాయక్




క్రీడలను ప్రారంభిస్తున్న సైదానాయక్

మహబూబాబాద్ రూరల్ : విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడల్లో రాణించాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మాలోత్ సైదానాయక్ సూచించారు. మండలంలోని రెడ్యాల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం జోనల్ స్థాయి క్రీడలు నిర్వహించారు. ఈసందర్భంగా సైదానాయక్ మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలకు క్రీడా సామగ్రి అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. వాలీబాల్, ఖోఖో కబడ్డీ, చెస్, క్యారమ్స్ అంశాల్లో పోటీలు నిర్వహించగా 360 మంది బాలబాలికలు పాల్గొన్నారు. క్రీడల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, పీడీ ధరావత్ మోహన్ నాయక్, ఎంపీడీఓ రఘుపతిరెడ్డి, ఏటీడీఓ భాస్కర్, పీజీహెచ్‌ఎం కోటేశ్వరి, శత్రునాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరావత్ మోహన్ నాయక్, పీఈటీలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



పుస్తకావిష్కరణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

మరిపెడ రూరల్ : పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడంతో పాటు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీపీఎఫ్ చిన్నగూడూరు మండల ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఎల్లంపేట హైస్కూల్‌లో గణిత ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భాషాపండితుల విజయ పుస్తకావిష్కరణ
తొర్రూరు రూరల్ : అనేక ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న భాషాపండితుల ప్రమోషన్లను ప్రభుత్వం పరిష్కరించడాన్ని స్వాగతిస్తూ ఆ సంఘం పక్షాన మండలంలోని చెర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో విజయ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి రమేష్ మాట్లాడారు హెచ్‌ఎం మహంకాళి బుచ్చయ్య, భాషా పండితుల సంఘం నాయకులు అలీ, రజనీకాంత్, స్వర్ణలత, ప్రేమ్‌సాగర్, సురేష్,రాజు, సబియాభాను, పద్మావతి, పాల్గొన్నారు.

ఓపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలి
మహబూబాబాద్ అర్బన్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు వడ్డేబోయిన శ్రీనివాస్ తెలిపారు. శ్రీకాంత్‌నాయక్, నాగముని, లింగారెడ్డి, లక్ష్మీకాంత్, మమత, రోహిత్, భద్రునాయక్‌చ ఓకాంర్, శ్రీను, వీరన్న, అశోక్, భాస్కర్, శివకుమార్, నరేష్, రామరావు పాల్గొన్నారు.

టై, బెల్టుల పంపిణీ

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని సింగారం యూపీఎస్‌లో విద్యార్థులకు టై, బెల్టులు గురువారం పంపిణీ చేశారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..
నెల్లికుదురు : తెలిసి తెలియక చిన్న వయస్సులో పెళ్లిల్లు చేసుకుని భవిష్యత్‌ను ఆగం చేసుకోవద్దని లైయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మాధవపెద్ది వాణి విద్యార్థినులకు సూచించారు.తొర్రూర్ సేవా తరుణి ఆధ్వర్యంలో క్లబ్ సభ్యురాలు పెరుమాండ్ల స్వాతి–రమేష్ కూతురు పుట్టిన రోజున గురువారం మండలంలోని మేచరాజుపల్లి పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు, స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు.